తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక వార్త

అభివృద్ధికి పెద్ద పీటవేయడమే

# ప్రభుత్వ లక్ష్యం

**ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి**



వేణుగోపాలపురంలో ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

వెదురుకుప్పం, ఆగస్టు 16 ప్రభాతవార్త :
అభివృద్ధికి పెద్ద పీటవేయడమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రూపొందించడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళాత్తూరు నారాయణస్వామి పేర్కొన్నారు. మండలంలోని మాంబేడు పంచాయితీ పరిధిలోని వేణుగోపాలపురం గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా అందుతున్నాయి ... ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి తెలుసుకోవడంకు జగనన్న గడప గడప కార్యక్రమం ఏర్పాటు చేశారని చెప్పారు. నవరత్నాల పథకాల ద్వారా ప్రతి కుటుంబంకు ప్రయోజనం వనకురేలా విధివిధానాలు తయారు చేయడం జరిగిందన్నారు.గ్రామీణ పేద విద్యార్థులకు కార్పోటు స్థాయి వసతులతో నాణ్యమైన విద్యనందించడం కొరకు అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా వసతి దీవెన, నాడు-నేడు ద్వారా ప్రభుత్వ బడుల్లో మెరుగైన సవతులు కల్పించడం జరుగుతుందని చెప్పారు. గ్రామీణ విద్యార్థులకు ఇంగ్లీషు బోధనను అందుబాటులో తీసుకువచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. చదువుకోవడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయని గుర్తించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. మహిళాల అభ్యున్నతికి ఆసరా,చేతోడు పథకాలు తీసుకవచ్చారని గుర్తు చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిచడం జరుగుతుందన్నారు. అనంతరం గడప గడపకు వెళ్ళి ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్న తీరును ఆరా తీశారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాల కరపత్రాలు అందజేశారు. మహిళలను, ప్రజలను సమస్యలు ప్రశ్నించి తెలుసుకున్నారు. మాంబేడు పంచాయితీ పరిధిలో ఓ గ్రామ వాలంటీర్ సంక్షేమ పథకాలబ్రోచర్‌ను తారుమారు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని అలాంటి వాలంటీర్‌ను విధుల నుంచి తొలగించాలని ఎంపిడివో సుధాకర్‌రావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి, జడ్పీటిసిచలం పాళ్యం సుకుమార్, సర్పంచ్ భారతి, ఎంపిపి బండి నాగరాణి, ఎంపిడివో సుధాకర్‌రావు, నాయకులు బండి గోవర్ధన్ రెడ్డి, హేమసుందర్ రెడ్డి, రోసు రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం కుంభాభిషేకం,బ్రహ్మోత్సవాలకు సీఎం జగన్‌కు ఆహ్వానం



సీఎం జగన్‌కు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బాబు, ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ సురేష్‌బాబులు.

# డిగ్రీ విద్యార్థులకు ఇంటర్‌షిప్

**జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి**



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 16 ప్రభాతవార్త : విజ్ఞానంతో పాటు భవిష్యత్ ఉద్యోగ అవకాశాలు కలిగేలా జిల్లాలో డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇంటర్‌షిప్ ప్రభుత్వ శాఖల, యూనివర్శిటీ సమన్వయంతో కల్పించేలా చూడాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి సూచించారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్స్, ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త విద్యా విధానంతో ప్రభుత్వం డిగ్రీ విద్యార్థుల భవిష్యత్ ఉద్యోగాలకు, వ్యాపారాలకు ఉపయోగపడే ఇంటర్‌షిఫ్ ఏర్పాటు చూడాలన్నారు. జిల్లాలో ఎస్వీయూనివర్శిటీ, మహిళా యూనివర్శిటీ, సింహపురి యూనివర్శిటీ విద్యార్థులు 15 వేలు వరకు ఉన్నారన్నారు. మన జిల్లాలోనే శ్రీసిటీ, ఎలక్ట్రానిక్ క్లస్టర్, ఆక్వా, అగ్రికల్చర్, ఫుడ్ టెక్నాలజీ అవకాశాలకు కొరత లేదన్నారు. దేశంలో ఎక్కడా లేని మనకు సచివాలయ వ్యవస్థ ఉందని, పథకాలపై ఇంటర్‌షిఫ్ చేసి రిపోర్ట్ ఇవ్వగలిగినపుడే ప్రభుత్వానికి కూడా థర్డ్ పార్టీ ఆడిట్ రిపోర్ట్ కూడా వస్తుందని తెలిపారు. యూనివర్శిటీ వారు ఎల్ఎంఎస్‌లో విద్యార్థులు ఎన్రోల్ త్వరగా పూర్తి చేయాలన్నారు. విద్యార్థులు కూడా సక్రమంగా నిర్వహించి విజ్ఞానం పొందేలా చూడాలన్నారు. ఈ సమీక్షలో జేసీ డీకే బాలాజీ, ఎస్వీయూ రిజిస్ట్రార్ హుస్సేన్, రెక్టార్ శ్రీకాంత్‌రెడ్డి, సింహపురి యూనివర్శిటీ రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి, మహిళా యూనివర్శిటీ రిజిస్ట్రార్ మమత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సదుం,సోమల, రొంపిచెర్ల మండలాల్లో

# మంత్రి పెద్దిరెడ్డి సుడిగాలి పర్యటన



పనులకు సంబంధించి మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

సదుం,సోమల,రొంపిచెర్లఆగస్టు16 ప్రభాతవార్త
రాష్ట్ర విద్యుత్ అటవీ భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళవారం సదుం,సోమల, రొంపిచెర్ల మండలాల్లో సుడిగాలి పర్యటన జరిపారు.తొలుత రొంపిచెర్ల మండలం పెద్దమల్లెల గ్రామ పంచాయతీ పరిదిలోని బెస్తపల్లెలో పునఃనిర్మాణంలో ఉన్న మాదవరాయస్వామి వారి ఆలయాన్ని సందర్శించారు.ఇక్కడ రూ.కోటి.50లక్షలతో జరుగుతున్న గాలి గోపురం నిర్మాణ పనులను పరిశీలించారు. అదేవిధంగా ఆలయ పనులు తిరిగి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం సదుం మండలం యర్రాతివారిపల్లెలోని అయ్యప్ప ఆలయాన్ని సందర్శించారు. వినాయక, ఆంజనేయ, నాగమల్లేశ్వర, అయ్యప్ప స్వామివార్లను దర్శించిపూజలు నిర్వహించారు. అనంతరం ద్వజస్తంభం బంగారు తాపడం పనులను పరిశీలించారు. అక్కడికి వచ్చిన వారి నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం సదుం-సోమల మార్గంలో గార్గేయనదిపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. పనులను తొందరగా పూర్తి చేయమని అదికారులను ఆదేశించారు.అక్కడి నుంచి సోమల మండలంలోని పెద్దఉప్పరపల్లె పంచాయతీ దుర్గంకొండను సందర్శించారు. దుర్గంకొండలో రూ.2.5కోట్లతో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాలు,కల్యాణమండపం నిర్మాణాలను పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గార్గేయ మునీశ్వరస్వామిని దర్శించుకునిప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమాలలో ఆయన వెంట జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, తితిదే బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్,పలమనేరు ఆర్డీఓ శివయ్య,జడ్పీ సీఈఓ ప్రభాకరరెడ్డి, జడ్పీ ఛైర్మెన్ శ్రీనివాసులు,ఎంపీపీలు చిచ్చిలిపురుషోత్తంరెడ్డి(రొంపిచెర్ల), ఎల్లప్ప(సదుం), ఈశ్వరయ్య(సోమల), జడ్పీటీసీలు రెడ్డీశ్వరరెడ్డి, సోమశేఖరరెడ్డి, అమాసమోహన్,సోమల మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు అరుణ,ఉపాధ్యక్షుడు శివారెడ్డి,సింగిల్ విండోఅద్యక్షులు హరినాథరెడ్డి,తిమ్మారెడ్డి,డాక్టర్‌వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, సర్పంచిలు ఇబ్రహీంఖాన్,ప్రసాద్‌నాయుడు, నాగిరెడ్డి,వెంకట రమణ, శ్రీనివాసులురెడ్డి, యండపల్లె కళావతి, ఎంపీటీసీసభ్యులు మల్లికార్జున, తహశీల్దారు చంద్రశేఖర్, ఈఓఆర్‌డీ వరప్రసాద్, వైకాపా నాయకులు ప్రకాష్‌రెడ్డి, శ్రీదర్‌రెడ్డి, మనోహరరెడ్డి, వెంకటరెడ్డి, నాగిరెడ్డి,రమేష్, రెడ్డెప్పరెడ్డి,రామచంద్రయ్య, చౌడేపల్లె సీఐ మధుసూధన్‌రెడ్డి,ఎస్ఐలు మారుతి,లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా
నిమజ్జన ఏర్పాట్లు చేయండి : ఎమ్మెల్యే భూమన
4 లో

# పనిచేయని హాజరు యాప్..

## ఉపాధ్యాయుల్లో ఆందోళన !!

**- తొలిరోజే పలువురికి చుక్కెదురు !!**



వివరాలు నమోదు కాలేదని చూపుతున్న ఉపాధ్యాయులు

కుప్పం, ఆగస్టు 16 ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల హాజరు నమోదుకు సంబంధించి సిమ్స్ యాప్‌ను అందుబాటులో తెచ్చిన విషయం విదితమే. ఈయాప్‌లో ప్రతిరోజూ ఉదయం తొమ్మిది గంటల లోపల ఉపాధ్యాయులు పాఠశాలకు హాజరై తమ హాజరును యాప్‌లో జిపిఎస్ విధానంలో నమోదు చేసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ నేపథ్యంలో మంగళవారం కుప్పం నియోజకవర్గంలో ఉన్న ఉపాధ్యాయులకు యాప్ సర్వర్ పనిచేయక తమ హాజరును నమోదు చేసుకోలేకపోయారు. స్థానిక బాలికల హైస్కూల్‌లో 18మంది ఉపాధ్యాయులకు గాను ఇద్దరికి మాత్రమే ఆన్‌లైన్‌లో అటెండెన్స్ నమోదు కాగా మిగతా వారి హాజరు నమోదు కాలేదు. దీంతో ఉపాధ్యాయులు కొంత ఆందోళనకు గురయ్యారు. ఉన్నతాధికారులు స్పందించి హాజరు నమోదు యాప్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులో తేవాలని లేకుంటే తమ పరిస్థితి ఏ ంటని పలువురు ఉపాధ్యాయులు వాపోయారు.

# భార్య కాపురానికి రాలేదని కడతేర్చాడు

**- తమిళనాడులో హత్య చేసి**

**కుప్పంలో లొంగిపోయిన భర్త**



భార్యను హతమార్చిన వేలు మురుగన్. ఇన్‌సెట్లో అరుల్‌మొళి

కుప్పంరూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త
భార్య కాపురానికి పిలిస్తే రాలేదని భర్త భార్యను కత్తితో పొడిచి హత్య చేసాడు. అనంతరం ద్విచక్రవాహనంలో కుప్పంకు వచ్చి పోలీసులకు లొంగిపోయాడు. ఈసంఘటనకు సంబంధించి అర్బన్ సిఐ శ్రీధర్ తెలిపిన మేరకు వివరాలిలా.. కుప్పం మండలం మహ్మద్‌పురం పంచాయతీ కృష్ణాపురంకు చెందిన వేలు మురుగన్ (32)కు తమిళనాడులోని తిరుపత్తూరు జిల్లా జీవనందపురంకు చెందిన అరుల్‌మొళి (28)తో ఎనిమిదేళ్ల క్రితం వివాహం జరిగింది. ప్రస్తుతం ఆమె మూడు నెలల గర్భిణి అని నిందితుడు పేర్కొన్నాడన్నారు. వేలు మురుగన్ పిఇఎస్ వైద్య కళాశాల ఎదుట పానీపూరి దుకాణం నడిపేవాడన్నారు. ఇటీవల తన తల్లిదండ్రుల ఇంటకి అరుల్‌మొళి వెళ్లగా భర్త వేలు మురుగన్ కూడా అక్కడకు వెళ్లి భార్యను కాపురానికి రావాలని ఘర్షణ పడ్డాడు. ఈ నేపథ్యంలో భార్యను హతమార్చినట్లు నేరం అంగీకరించాడన్నారు. నిందితుడు వేలు మురుగన్‌ను తమిళనాడు పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

# మహిళ ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం

**రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి రోజా**

వడమాలపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త:
మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన సర్వీసులు, క్రీడా శాఖ మాత్యులు రోజా పేర్కొన్నారు. మంగళవారం వడమాలపేట మండలంలోని టీసీ అగ్రహారం గ్రామంలో స్విమ్స్ వారి పింక్ బస్ ద్వారా మహిళలకు ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు సాధారణంగా వచ్చే క్యాన్సర్ వ్యాధిని అశ్రద్ధ చేయరాదన్నారు. రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారం క్యాన్సర్, నోటి క్యాన్సర్‌కు వైద్య పరీక్షలు ఉచితంగా ఇక్కడ నిర్వహిస్తారని, మహిళా డాక్టర్లు, మహిళా వైద్య సిబ్బంది ఈ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ పరీక్షలను 35 సంవత్సరాలు పైబడిన వారు ఎవరైనా చేసుకోవచ్చని తెలిపారు. వ్యాధి ప్రారంభ దశలోఉన్న వారికి సులువుగా ప్రమాదం నుంచి బయటపడే అవకాశం ఉందని, కాబట్టి ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆరోగ్య భద్రత పొందాలని కోరారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని కుటుంబం ఆరోగ్యంగా ఉంటే దేశం కూడా ఆరోగ్యంగా ఉంటుందని, దేశాభివృద్ధికి మహిళల ఆరోగ్యం చాలా కీలకమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రోశయ్య, మెడికల్ ఆఫీసర్ చక్రపాణి, సీహెచ్‌వో పురుషోత్తంరెడ్డి, వైస్ ఎంపీపీ లోకేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు మంజుల బుజ్జిరెడ్డి, ధర్మయ్య, నాయకులు చైతన్య, వేణు, వెంకటరెడ్డి, మునిశేఖర్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఎస్‌వీఐఎంఎస్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ గంగమ్మతల్లి జాతర





రేణిగుంట, ఆగస్టు 16 ప్రభాతవార్త:
రేణిగుంటలో కొలువుతీరిన శ్రీశ్రీశ్రీ గంగమ్మతల్లి జాతర సోమవారం గెరిగె ఊరేగింపుతో ప్రారంభమై మంగళవారం వైభవంగా జరిగింది. దేవాలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. గుడి ప్రాంగణంలో ఆడపడుచులు ముత్తైదువులు పొంగళ్లు పొంగించారు. శూలం వద్ద అమ్మవారికి అంబళ్లు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. కొత్త అంగళ్ల రంగుల రాట్నాలు, కోలంబస్, జెయింట్ వీల్ తదితర వినోద వస్తువులు జాతరకు కొత్త శోభను చేకూర్చాయి. ఆలయ వంశపారం పర్య ధర్మకర్త కమిటీ చైర్మన్ సోలా మల్లికార్జున్‌రెడ్డి, సభ్యులు జ్యోతి నారాయణ, వీఆర్ రావణన్, సదాశివరెడ్డి, సుబ్రహ్మణ్యం, ఉమేష్ తదితరులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేసి కట్టుదిటమైన చర్యలు చేపట్టారు. రేణిగుంట డీఎస్పీ రామచంద్ర, అర్బన్ సీఐ సుబ్బారెడ్డి, అర్బన్ ఎస్ఐలు సునీల్, ఈశ్వరయ్య, గాజులమండ్యం ఎస్ఐ ధర్మారెడ్డి, తమ సిబ్బందితో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. రష్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, డాక్టర్ బాబు, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేతో పాటు అమ్మవారి దర్శించుకున్న వారిలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, పట్టణ వైకాపా అధ్యక్షుడు ప్రభాకర్, ఉపాధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, రేణిగుంట, సర్పంచ్ నాగేషం, కో-ఆప్షన్ మెంబరు సుభాన్‌రాజా, వైస్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, వైకాపా నేతలు దయాకర్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి ఉన్నారు. అర్ధరాత్రి స్థానిక రజకుల ఇంటి వద్ద నుంచి అమ్మవారి ప్రతిమ మేళ తాళాలు బాణసంచా వేడుకలతో ఊరేగింపుగా శ్రీ గంగమ్మ శూలం వరకు తీసుకొచ్చి అక్కడ ప్రతిష్టించి ఆలయ నిర్వాహకుడు సోలా మల్లికార్జున్‌రెడ్డి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. గుడి ప్రాంగణంలో జరిగిన సాంస్కృతిక ప్రదర్శన అందరిని అలరించింది.

# ఆధిపత్యపోరులో తెలుగుతమ్ముళ్లు !



## నగర కమిటీలోనూ అసంతృప్తులు

ప్రభాతవార్త-తిరుపతి:
"కొండ నాలుకకు మందేస్తే ఉన్ననాలుక ఊడిందనే"చందంగా తిరుపతి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి నగరకమిటీని ఏర్పాటుచేస్తే ఆ కమిటీ ఆధిపత్యపోరులో నలిగిపోతోందని కార్యకర్తలు మధనపడుతున్నారు. నూతన కమిటీలో నియామకమైన నాయకులు కనీసం పార్టీ పరిస్థితిని చక్కదిద్ది, అందరినీ సమన్వయంచేసుకుని పనితీరుసాగిస్తారని భావించిన కార్యకర్తలు, ద్వితీయశ్రేణి నాయకులకు నిరాశే కలిగిస్తున్నారని వాపోతున్నారు. గత నగర కమిటీ కంటే నూతన కమిటీ ఆర్భాటాలు పలికి ఏమీ చేయలేకపోతోందని బాహాటంగా మండిపడుతున్నారు. కనీసం ఇప్పటివరకు నగర కమిటీ నాయకులు కార్యకర్తలను కలసి పట్టించుకున్న పాపానలేదని అసహనం చెందుతున్నారు. నూతన నగర కమిటీ నియామకం తరువాత పార్టీ సభ్యత్వనమోదు, తిరుపతి టౌన్‌బ్యాంకు ఎన్నికలు జరిగాయి. ఈ రెండు కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాల్సిన నగర కమిటీ ప్రేక్షకపాత్ర పోషించిందని విమర్శిస్తున్నారు. ఇదే సమయంలో నగర కమిటీలో కీలక బాధ్యతలు వహిస్తున్న ఇద్దరు నేతలు కూడా పార్టీలో సీనియర్‌నేతలను, కార్యకర్తలు, ద్వితీయశ్రేణి నాయకులను పట్టించుకుంటున్న దాఖలాలు లేవనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. పదవులు రాకముందు ఒక మాట, పదవులు దక్కించుకున్న తరువాత మరోమాట చెబుతుండటంతో నగర కమిటీపై కార్యకర్తల్లో విశ్వాసం సన్నగిల్లుతోందని అంటున్నారు. ఇందుకు తాజా నిదర్శనంగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు 75వసంతాల స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను అజాదికా అమృత్ మహోత్సవ్ పేరుతో పార్టీ నేతలు ఘనంగా టౌన్‌క్లబ్ కూడలిలో జరుపుకున్నారు. ఇందుకు నగరంలో ఆదివారం ఉదయం 75అడుగుల జెండాతో ప్రదర్శన చేశారు. ఈ సమావేశంలో కొందరు నాయకులు ఫోటోలకే తమతమ ఆధిపత్యం చూపారు. ఓ మహిళ నాయకురాలు ఏకంగా తమను వెనుక్కు నెట్టేశారని కన్నీటిపర్యంతమయ్యారు. నగరపార్టీలో సమన్వయం కొరవడిందని, కేడర్ ఉన్న నాయకులు, శ్రేణులకు కనీసం గుర్తింపు లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తమవుతోంది. నగరకమిటీ కీలకంగా వ్యవహరించాల్సి ందిపోయి కార్యకర్తలను, పార్టీలోని అభిమానులను పట్టించుకోవడంలేదనే విమర్శలకు ఎలా పనితీరు సాగిస్తారనేది విస్మయమే. నగర కమిటీ తీరుతో రాష్ట్ర,జాతీయ,జిల్లా స్థాయి కేడర్ నాయకులు నోట్లో వెలగపండు పడితే పరిస్థితి ఉందంటూ పదవి విరుస్తున్నారు.

# శాస్త్రోక్తంగా కుంభాభిషేకం పూజలు



కాణిపాకం, ఆగస్టు 16 ప్రభాతవార్త:
సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో ప్రధాన ఆలయ చతుర్వేద హవన సహిత మహాకుంభాభిషేకం పూజలు రెండో రోజూ మంగళవారం శాస్త్రోక_ ంగా జరిగాయి. ఈనెల 21న జరుగనున్న ఆలయ మహాకుంభాభిషేకంకు సంభందించి సోమవారం నుండి ఆలయంలో కుంభాభిషేకం పూజలు ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో ఏర్పాటు చేసిన యాగశాలలో ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రెండో రోజు ఉదయం వేదపండితులచే వేదస్వస్తి, యాగశాల ప్రవేశం, కలశస్థాపన, అగ్నిమంథనం, గణపతిహోమం, చతుర్వేద పారాయణం, చతుర్వేదహవనం, లఘుపూర్ణాహుతి, నారీజన మంత్రపుష్పములు కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే సాయంత్రం చతుర్వేద పారాయణం, చతుర్వేదహవనం, లఘుపూర్ణాహుతి, కలశారాధన. నీరాజన మంత్రపుష్పములు తదితర పూజాధి కార్యమ్రాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ దాతలు ఐకారవి, గాయత్రీదేవి, గుత్తికొండ శ్రీనివాస్, జానకి, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, ఈఓ ఎంవి.సురేష్‌బాబు ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి,ఏఈఓ కృష్ణారెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి,శ్రీనివాస్‌లతో పాటు వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతనధర్మ చిహ్నలు దేవాలయాలు : మంత్రి పెద్దిరెడ్డి

## -జీర్ణోద్ధరణ దిశగా పరుగులు

చౌడేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త

సనాతన ధర్మ చిహ్నలు దేవాలయాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఎ.కొత్తకోట పరిధిలోని అగస్తీశ్వరస్వామి, పట్టణంలోని శ్రీమృత్యుంజయేశ్వర స్వామి, వేణుగోపాలస్వామి, బోయకొండ గంగమ్మ ఆలయాలను సం దర్శించారు. అదే విధంగా ఆయా ఆలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పనుల్లో నాణ్యతతోపాటు జాప్యం జరగ కుండాచూడాలనిఅధికారులనుఆదేశించారు.వైకాపాప్రభుత్వం ఆధ్వర్యం లో రాష్ట్రంలోని దేవాలయాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట డం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహ న్రెడ్డిచే మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు శ్రీకారం చుదుతున్నామన్నారు.



ఆలయాల అభివృద్ధితోపాటు భక్తుల సౌకర్యార్థం వారు కోరుకున్న ట్లుగా పనులు చేస్తున్నామనీ, ప్రతి దేవాలయం వద్దకూ ఆర్టీసీ సేవల ను విస్తృత పరస్తున్నామని గుర్తు చేసారు. శతాబ్దాలనాటి ఆలయాల జీర్ణోద్ధరణకు కృషి చేస్తున్నామనీ, శక్తిక్షేత్రం బోయకొండలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి వైపు దూసుకెళుతోందన్నారు. రాష్ట్ర అభి వృద్ధి, ప్రజా సంక్షేమం రెండు కళ్ళులా భావించి ఆ దిశగా వెళుతున్న వైకాపా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి సహకరించాలని ఆయన కోరారు. టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, జడ్పీ ఛేర్మన్ జి.శ్రీనివాసులు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, దృశ్య కళలు అకాడమీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు, జడ్పీటీసీ ఎన్.దా మో ధర్‌రాజు, ఎంపిపి జి.రామ్మూర్తి, బోయకొండ, ఆగస్తీశ్వరస్వామి కొండ ఛేర్మన్లు మిద్దింటి శంకరనారాయణ, రామనారాయణరెడ్డి, మండలంలోని సర్పంచులు, ఎంపిటీసీ సభ్యులు, ప్రభుత్వశాఖల అధికారులు, వైకాపా స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'హిందూ ముస్లీంల సంబంధం' పుస్తక ఆవిష్కరణ

చిత్తూరురూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త:



స్థానిక ఎస్‌పి సావిత్రమ్మ ప్రభుత్వ కళాశాల హిందీ ఆచార్యులు డాక్టర్. షమ్స్ అక్తర్ పుస్తకరూపంలో తీసుకువచ్చిన 'హిందూ ముస్లింల సంబంధం' అనే పుస్తకాన్నికళాశాలవ్యవస్థాపకులు వెంకటేశ్వర చౌదరీ, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. మనోహర్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘనపై కలెక్టర్‌కు ఎమ్మెల్సీ ఫిర్యాదు

చిత్తూరురూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఎన్నికల్లో చిత్తూరు స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి శాసనమండలి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికై శాసనమండలి సభ్యునిగా కొనసాగుతున్న తనకు నగరంలో జరిగిన పలు ప్రారంభోత్సవాలు, కార్యక్రమాల్లో తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఉద్దేశ్యపూర్వకంగా ప్రోటోకాల్ ఉల్లంఘనలకు అధికారులు పాల్పడుతున్నట్లు శాసన మండలి సభ్యుడు బి.ఎన్.రాజసింహులు జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసారు. చిత్తూరు స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి శాసనమండలి సభ్యులుగా, చిత్తూరు నగరపాలక సంస్థలో ఎక్స్ అఫిషియో సభ్యులుగా కొనసాగుతున్నప్పటికీ తనకు 14వ తేది గాంధీ సర్కిల్‌నందు నిర్వహించిన ఉద్యానవన ప్రారంభోత్సవానికి ఎటువంటి ఆహ్వానపత్రిక పంపలేదనీ, శిలాఫలకంలో పేరు సైతం నమోదుచేయాలని ఫిర్యాదు చేసారు. అలాగే నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించిన ముద్రించిన ఆహ్వాన పత్రికల్లో శాసనమండలి సభ్యులుగా తన పేరును ముద్రించలేదని పేర్కొన్నారు. ఈ విషయాలపై సమగ్రంగా దర్యాప్తు చేయించి సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## అంకితభావానికి డాక్టర్ కార్తీక్ నిదర్శనం-వైద్యసిబ్బంది

పుంగనూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త :



ప్రజలకు వైద్యసేవలందించడంలో ఎప్పటికపుడు సిబ్బందిని అప్రమత్తంచేయడంతోపాటూఅంకిత భావంతో సేవలందిస్తున్న డాక్టర్ కార్తీక్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డు ఇచ్చి స్వాతంత్ర్యది నోత్సవ సందర్భంగా సత్కరించడం ముదావహమని మండ లవైద్యసిబ్బందిఅభినందించారు. మంగళవారం అడవినాధుని కుంట ప్రాథమిక వైద్యకేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో డాక్టర్లు, సూపర్‌వైజర్లు, నర్సులు, ఆశావర్కర్లు సంయుక్తంగా ఆయనను సత్కరించారు. ఈసందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ పట్టణ, మండల పరిధిలో ప్రతివారం గర్భిణీస్త్రీలకు వైద్యసేవలకు శ్రీకారంచుట్టి సిబ్బందికి దిశానిర్దేశం చేశారన్నారు. ఇదేరీతిలో కరోనా బూస్టర్‌డోసుల సేవలకు కూడా ఆయన సూచనలు ఎంతో ఉపయుక్తమయ్యాని పేర్కొన్నారు.

## అర్హులందరికీ ఇంటి పట్టాలు

పాలసముద్రం, ఆగస్టు 16 ప్రభాతవార్త:

అర్హులైన వారందరికీ ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని తహసిల్దారు బాబు వనదుర్గాపురం విఆర్‌ఓ తంగరాజును ఆదేశించారు. వనదుర్గాపురం ఎస్టీ కాలనీ వాసులు తమకు ఇళ్ళ స్థలాలివ్వడం లేదని ఫిర్యాదు చేయడంతో ఈ విషయమై విచారించడానికి మంగళవారం విచ్చేసిన తహసిల్దారు బాబు ఎస్టీ కాలనీల ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగారు. పలుమార్లు ఇంటి పట్టాల కోసం దరఖాస్తులు చేసుకొన్నప్పటికీ ఇప్పటి వరకు మంజూరు చేయలేదని ఎస్టీలు తహసిల్దారు దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై తహసిల్దారు బాబు స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని విఆర్‌ఓను ఆదేశించారు.

## టీచర్ల ప్రావిజనలల్ సీనియార్టీ జాబితా సిద్ధం

చిత్తూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త:

సెకండరీ గ్రేడ్ టీచర్ల నుండి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులకు అర్హులైన ఉపాధ్యాయుల ప్రొవిజనల్ సీనియార్టీ జాబితాను పాఠశాల విద్య కమీషనర్ కార్యాలయం డివైఇఓలు, ఎంఇఓల మెయిల్‌లో పొందుపరిచారు. ఈ ప్రొవిజన్ సీనియార్టీ జాబితాను ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా పరిశీలించుకొని ఎదైనా అభ్యంతరాలు వుంటే ఆగస్టు 20వ తేదీలోపు సంబంధిత ఆధారాలతో జిల్లా విద్యాశాఖ కార్యాలయంకు సమర్పించాలని డిఇఓ శ్రీరామ్ పురుషోత్తం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే సీనియార్టీ జాబితాలో ఉపాధ్యాయుల పేర్లు పూర్తిగా లేకుంటే అలాంటి ఉపాధ్యాయులు తమ ఒరిజినల్ సర్వీస్ రిజిస్టర్లను తీసుకొని డిఇఓ కార్యాలయంకు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

## జోసఫ్‌రాజుకు ఉత్తమ సేవా పురస్కారం

చిత్తూరురూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త:



కరోనా సమయంలో నిరాశ్రయులకు ఉత్తమ సేవలందించిన సపోర్టు సంస్థ అధ్యక్షులు సి.జోసఫ్‌రాజు స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఇంఛార్జీ మంత్రి కె.వి.ఉషశ్రీ చరణ్, జిల్లా కలెక్టరు హరినారాయణచేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకొన్నారు. ఈ సందర్భం గా జోసఫ్‌రాజు మాట్లాడుతూ ఈ అవార్డుతో తనకు బాధ్యత మరింతగా పెరిగిందనీ, మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను చేపడుతానని పేర్కొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## భారత కీర్తి పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులు

పెద్దపంజాణి, ఆగస్టు 16, ప్రభాతవార్త:



75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెద్దపం జాణి మండల ఉపాధ్యాయులు భారత కీర్తి పురస్కా రాలు అందుకున్నారు. తిరుపతి వే ఫౌండేషన్ వారు ఆజాదీకా అమృత మహోత్సవంలో భాగంగా 75 రోజులు వినూత్న కార్యక్రమాలలో భాగంగా పెద్దపం జాణి లో 30 రోజుల పాటు ఉపాధ్యాయులు చేపట్టిన కార్యక్రమాలను, సేవలను ఫౌండేషన్ వారు న్యాయ నిర్ణేతల కమిటీకి పంపగా మండలంలోని నాగిరెడ్డిపల్లె ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి, జీవశాస్త్ర ఉపాధ్యాయులు మీనాక్షి, ఆంజప్ప, రాయల పేట ఉర్దూ ఉపాధ్యాయులు డా.మొగ్రిమేకల దేవరాజులు, కొత్త ముద్దెపల్లె ఉపాధ్యాయులు జ్యోతి, నడింపల్లె ఉపాధ్యాయులు ఇందిర, కొత్తపల్లె ఉపాధ్యాయులు వెంకటేష్, లింగాపురం ఉపాధ్యాయులు చందన, అమ్మరా జుపల్లె ఉపాధ్యాయులు పల్లవిలతో పాటు పలు ఉపాధ్యాయులకు భారత కీర్తి పురస్కారాలు అందించారు.

## వాలంటీర్ల నిర్లక్ష్యంపై ఎంపిడిఓకు ఫిర్యాదు

పెద్దపంజాణి, ఆగస్టు 16, ప్రభాతవార్త:

మండలంలోని వీరప్పల్లె పంచాయితీలోని వాలంటీర్ల నిర్లక్ష్యంపై సర్పంచ్ పార్వతమ్మ, ఎంపిటిసి సుబ్రమణ్యం మంగళవారం ఎంపిడిఓకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా పంచాయితీలోని వాలంటీర్లు తాము నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలను హాజరు కాకుండా తమను అగౌరవపరుస్తున్నారని, ఈ నెల 15న స్వతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి సైతం వారు హాజరు కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలందరి పార్టీ వైకాపాలోకి ఎంత భారీగా చేరుతారో గ్రామీణ ప్రాంతాలు, దేవాలయాలు మరింతగా అభివృద్ధి దిశలో పయనిస్తాయని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు.

## ఎ.కొత్తకోటలో వైకాపాలోకి భారీగా చేరికలు

చౌడేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త



రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దేవాలయాల సందర్శనార్థం మండలానికి వచ్చారు. ఈ క్రమంలో ఎ.కొత్తకోటలో దుర్గసముద్రం, కొత్తకోటలకు చెందిన టిడిపి నాయకులు అధిక సంఖ్యలో మంత్రి సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకొన్నారు. నూతనం గా పార్టీలోకి వచ్చేవారికి సముచిత స్థానం కల్పిస్తా మనీ, అభివృద్ధిని చూసి చేరుతున్న వారందరికీ ధన్యవాదాలని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సినిమా రాజారెడ్డి, చిన్నా, షఫీలను ఆయన అభినందించారు. టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, జడ్పీ ఛేర్మన్ జి.శ్రీనివాసులు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, దృశ్యకళలు అకాడమీసభ్యుడుకూరపర్తిఅంజిబాబు, జడ్పీటీసీ ఎన్.దామోధర్‌రాజు, ఎంపిపి జి.రామ్మూర్తి, బోయకొండ, ఆగస్తీశ్వరస్వామికొండఛేర్మన్లుమిద్దింటిశంకరనారాయణ, రామనారాయణరెడ్డి, మండలంలోని సర్పంచులు, ఎంపిటీసీ సభ్యులు, ప్రభుత్వశాఖల అధికారులు, వైకాపా స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసిఎన్ విద్యాసంస్థలకు లయన్స్ క్లబ్ సేవా పురస్కారం

కుప్పంరూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త



కుప్పం ప్రాంతంలోని ప్రముఖ బిసిఎన్ విద్యా సంస్థలు అందిస్తున్న విద్య, సామాజిక సేవలను గుర్తిస్తూలయన్స్‌క్లబ్‌ఇంటర్నేషనల్‌సేవా పురస్కారం ను అందించారు. ఈసందర్భంగా లయన్స్ క్లబ్ సేవా పురస్కార ప త్రాన్ని బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ బిసి నాగరాజ్, వైస్ ఛైర్మన్ డా॥ సునీల్‌రాజ్‌కు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డా॥ మహేష్ అందించారు. కార్యక్రమంలో కెఇసి ప్రిన్సిపాల్ డా॥ సుధాకర్‌బాబు, లయన్స్‌క్లబ్‌అడ్మినిస్ట్రేటర్‌పిజిసెల్వం, వైస్ ప్రెసిడెంట్ రవీంద్రనాథ్, లెనిన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## 22వ వార్డులో ముమ్మరంగా డ్రైనేజీ పనులు

కుప్పం, ఆగస్టు 16 ప్రభాతవార్త



కుప్పం మున్సిపల్ పరిధి 22వ వార్డులో డ్రైనేజీ కాలువల పనులను వార్డు కౌన్సిలర్ బి. సురేష్‌కుమార్ అధ్వర్యంలో చేపడుతున్నారు. మంగళవారంజెసిబియంత్రంతో పూడుకుపోయిన కాలువల్లో మట్టిని తొలగించి కొత్తగా డ్రైనేజీ నిర్మాణం కోసం చర్యలు చేపట్టారు. త్వరలోనే వార్డుపరిధిలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు కౌన్సిలర్ సురేష్‌కుమార్ తెలిపారు.

# భూ ఆక్రమణను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

## - అనుమతి లేదని బోర్డు పెట్టిన తహసిల్దారు

పాలసముద్రం, ఆగస్టు 16 ప్రభాతవార్త:

పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీ ఎఏడబ్లు కాల నీకి సమీపంలోని విలువైన 2 ఎకరాలు భూ ఆక్రమణను పాలస ముద్రం రెవెన్యూ అధికారులు అడ్డుకొన్నారు. పాలసముద్రం తహసి ల్దారు స్థానిక విఆర్‌ఓ, సర్వేయర్‌తో ఆక్రమణకు గురైన భూమిని సర్వేచేయించి ఆ భూమి ప్రభుత్వ భూమిగా నిర్ధారించి ఎవరైనా అను మతి లేకుండా ఈ భూముల్లోకి ప్రవేశిస్తే చర్యలు తీసుకొంటామని



గురువారం ఆక్రమణకు గురై న భూమిలో బోర్డు పెట్టారు. వనదు ర్గాపురం ఎఏడబ్ల్యుకు సమీపంలోని2ఎకరాల ప్రభు త్వ భూమిని వెంకటేష్ అనే వ్యక్తిఆక్రమించుకొనితన భూ మిగాపేర్కొంటువుండే వాడు. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కావడంతో జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గురుప్రసాద్ ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారంపై తహసిల్దారు బాబు రంగంలోకి దిగి స్థానిక విఆర్‌ఓ రంగయ్య, సర్వేయర్లను ఆక్రమణకు గురైన భూమి వివరాలు గుర్తించి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. తహసిల్దారు ఆదేశాల మేరకు విఆర్‌ఓ, సర్వేయర్లు ఈ భూమిలోకి ఎవరైనా అనుమతి లేకుండా ప్రవేశిస్తే చర్యలు తీసుకొంటామని హెచ్చరిక బోర్డు పెట్టారు.

# గూడూరు డివిజన్

సూళ్లూరుపేట, కోట, వెంకటగిరి, బాలాయపల్లి దొరవారిసత్రం,

## టీచర్లకు ముఖ ఆధారిత హాజరు

కోట, ఆగస్టు 15 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు పాఠశాలలో హాజరు లో భాగంగా పాఠశాల విద్యాశాఖ మరో కొత్త యాప్ విడుదల చేసింది. దీని ద్వారా బోధన బోధనేతర సిబ్బంది ఈనెల 16 నుంచి తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరు ( ఫేషియల్ అటెండెన్స్ ) యాప్‌లో వారి సొంత చరవాణీలో పాఠశాల ప్రాంగణలోనే ఉదయం, సాయంత్రం హాజరును నమోదు చేయాల్సి ఉందని మండల విద్యాశాఖధికారి ఎం.వెంకటసునీల్ కుమార్ చెప్పారు. ఆయన మంగళవారం కోటలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 9గంటల లోగా హాజరు నమోదు చేయకుంటే యాప్ పనిచేయదన్నారు. తుదిగా సెలవుగా పరిగణిస్తారని చెప్పారు. పాఠశాల పని వేళ ముగిసిన తర్వాత యాప్‌లో మరో సారి హాజరు నమోదు చేయాలన్నారు. కోట మండలంలోని అందరు ఉపాధ్యాయులు ఆన్‌లైన్ ద్వారానే హాజరు సక్రమమంగానే హాజరు వేస్తున్నారని ఒక ప్రశ్నకు సమాదానం చెప్పారు.

## పొదుపు సంఘాల్లో రికవరీలు నూరుశాతం ఉండాలి

-తిరుపతి ప్రాజెక్టు డైరెక్టర్ ప్రభావతి

వెంకటగిరి రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త:



పొదుపు సభ్యులు తీసుకు న్న రుణాలు నూరుశాతం రికవరీఅయ్యేవిధంగా చూడా లని డిఆర్‌డిఓ తిరుపతి ప్రాజెక్టు డైరెక్టర్ ప్రభావతి అన్నారు. మంగళవారం వెంకటగిరిలోనిమండల పరి షత్ కార్యాలయ అవరణం లో ఉన్న స్త్రీ శక్తి భవనంలో ఎంఎస్ఇసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి ప్రభావతి మాట్లడుతూ పొదుపు సంఘలు ప్రభుత్వం వద్ద తీసుకోన్న రుణాలను నూరు శాతం రికవరీ చేయాలని సూచించారు. అదేవిధంగా సంఘాల సమావేశాలకు ప్రతి విఓఎ తప్పకుండా హాజరుకావాలని ఆదేశించారు. గ్రామ సంఘాల సమావేశాలకు ఖచ్చితంగా సిబ్బంది హాజరుకావాలన్నారు. సంఘాల లెక్కలు మరియు ఆడిట్ నిర్వహించాలని సభ్యులు తీసుకోన్న రుణాలతో వారి జీవనోపాధి మెరుగు పడే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు. అనంతరం మండల సమాఖ్య సమావేశంలో సిబ్బందని రివ్యూ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ డిపిఎం పట్టాభిరెడ్డి, ఎల్‌హెచ్ ఎపియం ఆదినారాయణ, వెంకటగిరి ఎపియం జమునా రాణి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## కోటలో దివంగత మాజీ ప్రధాని వర్ధంతి

కోట, ఆగస్టు 16 ప్రభాతవార్త



దివంగత మాజీ ప్రధాని మంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయ్ తృతీయ వర్ధంతి ని కోటలో భాజపా కార్యాలయంలో మంగళవా రం ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్.సారంగం రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వాజ్‌పేయ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాజ్‌పాయి దేశానికి చేసిన సేవలను రమేష్‌బాబు కొనియాడారు. ఆ మహనేత పాలనలో జాతీయ రహదార్లుకు కొత్త రూపం వచ్చిందన్నారు. సడక్ యోజన్ కింది అనేక గ్రామీణ రోడ్లు బాగుపడ్డాయన్నారు. ఆయన సిద్దాంతాలను ప్రతి భాజపా కార్యకర్త ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, అంబరిష్, మంట ప్రధానకార్యదర్శి, వాసు, ఇంతియాజ్, మైనారిటి నాయకులు కరిముల్లా, తదితరుల పాల్గొన్నారు.

## జీవాలకు డీవార్మింగ్ మందులు అందజేత

గూడూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త



తొలివిడత డీవార్మింగ్ పంపిణీలో భాగంగా గూడూరు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ సురేష్ ఆద్వర్యంలో మేకలు, గొర్రెలకు మందును అందజేయ డం జరిగింది. గూడూరు పట్టణంలోని1నుంచి8వ వార్డుల్లో మంగళవారం క్యాంపు నిర్వహించారు. 415 గొర్రెలు, మేకలకు మందును అందజేశారు. అలాగే గూడూరు మండల పరిధిలోని చెన్నూరు, కొండాగుంట, తిప్పవరప్పాడులో క్యాంపులు నిర్వహించి 1502 జీవాలకు డీవార్మింగు మందు ఉచితంగా త్రాగించారు. ఈసంధర్బంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ పాడి రైతులు జీవాలకు తప్పనిసరిగా డీవార్మింగ్ మందును అందించాలన్నారు. సీజనల్ వ్యాధులను జీవాలను రక్షించేందుకు మందులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కొండాగుంటలో జరిగిన డీవార్మింగ్ కార్యక్రమంలో సర్పంచ్ కోతిపాక రమణమ్మ చేతుల మీదుగా డీవార్మింగ్ మందును పంపిణీ చేశారు.

# సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌ను కలిసి ఎమ్మెల్యే

గూడూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త

గూడూరు నియోజవర్గంలోని సమస్యల పరిష్కారాని ౖ కోరుతూ గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డిని మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడపగడ పకు ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. గూడూరు మండలం మేకనూరులో సచివాలయం ఏర్పాటు చేయాలనికోరారు. గ్రామంలోనిప్రాథమికపాఠశాలను ఉన్నతపాఠశాల లో వీలినం కాకుండా ఆపాలని కోరారు. అలాగే పులివాని కండ్రిగలో



ఎలిమెంటరీస్కూల్‌కావాలనికోరినట్లుతెలిపారు. కొమ్మనేటూరు సచివాల యం పరిధిలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. వెంకటగిరి మెయిన్‌రోడ్డు నుండి రెడ్డిగుంట గ్రామం వరకు అప్రోచ్ రోడ్డు వేయాలని కోరారు. గూడూరు ఆటోనగర్ ఏర్పాటుకు 50ఎకరా లు, టింబర్ డిపోలకు, ఐరన్ స్క్రాప్‌కు, ప్లాస్టిక్స్ స్క్రాప్స్‌కి 25 ఎకరాలు కావాలని కోరారు. కొండాగుంట సచివాలయం బీసీకాలనీ లోని అంగన్‌వాడీ స్కూల్ నందు మరుగుదొడ్లు రిపేర్లు చేయాలని, ప్రహరి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దళితవాడలో ఉన్నఅంగన్‌వాడీస్కూల్‌కుప్రహరీనిర్మించాలనికోరారు. తిమ్మ సము ద్రం, వెంకటేశుపల్లిలో శిధిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రా లను మరమ్మత్తులు చేయాలని కోరారు. గ్రామంలో పింఛన్లు రాక పలువురు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తెలుగుగంగ కాలువ పక్కన దళితులు స్మశానికి వెళ్లడానికి గ్రెవెల్ రోడ్డును మంజూరు చేయాని కోరారు. స్పందించిన కలెక్టర్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఎమ్మెల్యే

## యల్లసిరి, పెళ్లకూరులో పంటకోత ప్రయోగాలు

యల్లసిరి (చిట్టమూరు), ఆగస్టు 16 ప్రభాతవార్త



2022 ఖరీఫ్‌కు గాను చిట్టమూరు మండలంలో పంటకోతప్రయో గాలుప్రారంభమయ్యాయి. యల్లసి రి, పెళ్లకూరు గ్రామాల్లో ఏఎస్‌ఓ మస్తాన్‌బాబు ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. పంట దిగుబడిని అంచనా వేయడంతో పాటు ప్రకృతి వైపరిత్యాల వల్ల నష్టపోయే రైతులకు ప్రభు త్వం నుంచి పరిహారం లభిస్తుందని ఆయన తెలియజేశారు. యల్లసిరి, పెళ్లకూరు గ్రామాల్లో రైతులు పోచారెడ్డి గిరీష్‌రెడ్డి, దువ్వూరు ధనంజయరెడ్డి, వాకాటి సుందరరామిరెడ్డి పొలాల్లో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. ఇందులోభాగంగా యల్లసిరి గ్రామంలో మూడు ప్రయోగాలునిర్వహించగాఈప్రయోగాల్లోగ్రామవ్యవసాయసహాయకులు సునంద, కస్తూరయ్యలతోపాటు జడ్ బీఎస్‌ఎఫ్ మండల యాంకర్ కె.శివరామప్ప ,పీఆర్ పీ ఎస్‌కె ఖాసిం, ఐసీఆర్‌పీలు కన్నా శ్రీనివాసులు, సగుటూరు మధు, గుండుబోయిన గోపాలయ్య, ఐపీ స్రవంతి పాల్గొన్నారు.

## పేదల ఆపద్బాంధవుడు ధనంజయరెడ్డి

కోట, ఆగస్టు 16 ప్రభాతవార్త



పేద ప్రజల ఆశాజ్యోతి, ఆపద్బాంధవుడు కొడవ లూరు ధనంజయరెడ్డి అని కోట మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు దాసరి అంజమ్మ, జడ్పీటీసీ సభ్యులుదాసరికోటయ్య, వైసీపీసీనియర్ నాయకులు చేవూరు నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొడవలూరు ధనంజయరెడ్డి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా 68 కిలోల భారీ కేకును ఎంపీపీ అంజమ్మ, ఎంపీడీవో మారెళ్ల భవాని కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో ధనంజయరెడ్డి విశ్వాసంగా పేద ప్రజలు సేవ చేస్తున్నారని తెలిపారు. మెట్ట ప్రాంత గ్రామాలైన గూడలి, చంద్రశేఖ రపురం, రాజుపాలెం, ఊనుగుంటపాలెం, చిట్టేడు, మద్దాలి, మద్దాలికండ్రిగ, కేశవరం, రాఘవాపురం, వజ్జావారిపాలెం, సిద్ధమ్మకండ్రిగ గ్రామాల్లో ఆయన సొంత నిధుల తో రైతులకు సాగునీరు, తాగునీరు అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి.పుల్లారావు, డిప్యూటీతహశీల్దార్‌మ ల్లికార్జునరావు, ఎంఈవోవెంకటసునీల్‌కుమార్, చేవూరునాగేశ్వరరావు, పుట్టా నారాయణ, షనీల్‌రెడ్డి, నాగరాజు, గోనిపల్లి మస్తానయ్య, మండల వైసీపీ నాయకురాలు శేషమ్మ, మహిళా బ్యాంకు మేనేజర్ విజయలక్ష్మి, శివరామానాయుడు, మాజీ సర్పంచ్ వేణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాయన సేవలు మరువలేం

కోట, ఆగస్టు 16 ప్రభాతవార్త



వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొడవలూరు ధనంజయరెడ్డి ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలను మరువలేమని వైసీపీ సీనియర్ నాయకుడు చేవూరు నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో వైసీపీ కార్యకర్తలు, నాయకులు చేవూరు నాగేశ్వరరావును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు ధనంజయరెడ్డే అన్నారు. ఆయన జన్మదిన వేడుకలు ప్రతి ఏటా నెల్లూరులో నిర్వహించేవారమని, ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో ఉండటంతో ఆ లోటు లేకుండా ఇక్కడ ఆయన జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో షనీల్‌రెడ్డి, ఎంపీడీవో భవాని, ఎంపీపీ దాసరి అంజమ్మ, జడ్పీటీసీ కోటయ్య, పుట్టా నారాయణ, శివరామానాయుడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు అభినందనలు

కోట, ఆగస్టు 16 ప్రభాతవార్త



కోట ఎంపీడీవో మారెళ్ల భవానికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అధికారులు పురస్కారా న్ని అందజేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైసీపీ సీనియర్ నాయకులు చేవూరు నాగేశ్వరరావు, వైసీపీ కార్యకర్తలు ఎంపీడీవో భవానికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అంజమ్మ, జడ్పీటీసీ సభ్యులు కోటయ్య, షనీల్‌రెడ్డి, నాగరాజు, శివరామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టం జిఓ 129 అమలుకు పోరుబాట

## -ఉమ్మడి జిల్లాల ఎంఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు సురేష్ మాదిగ

వెంకటగిరిరూరల్ ఆగస్టు16ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఉచిత నిర్భంద హక్కు చట్టం12(1)సి అనుసరించి 2022=23 విద్యా సంవత్సరం నుంచి శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు మరియు తిరుపతి జిల్లా లోని అన్ని ప్రాంతాలల్లోని ప్రవేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యా హక్కుచట్ట జిఓ 129 అమలు చేయాలని ఉమ్మడి జిల్లాల ఎంఎస్ఎఫ్ మాజీజిల్లాఅధ్యక్షుడుమంగళపూరిసురేష్ మాదిగ అన్నారు. మంగళ వారం స్థానిక ఆర్ అండ్ బి అతిది గృహంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో అయన మాట్లడుతూ ఉచిత నిర్భంద హక్కు చట్ట వలన



ఎంతో మంది ఎస్‌సి, ఎస్‌టి ,బిసి మైనారిటి మరియు అగ్రవర్ణ పేదలకు మేలు జరుగుతుందని తెలియజేశారు. ఉచిత నిర్భంద విద్యా హక్కుచట్టంఅమలుచేయాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు జిల్లాలు మరియు నియోజక వర్గల ఉన్న ఎంఇఒల అఫీసులు ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఆదేవిదంగా ప్రాధమిక విద్యను సైతం హైస్కూల్ విద్య గా మార్చడం వల్ల పేద విద్యార్థులకు విద్యా దూరం అవుతుందన్నారు. ఆదేవిదంగా హస్టల్ లో ఉన్నటువంటి వసతులు మెస్ చార్జీలను వెంటనే విడు దల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మరియు ఎంఎస్ఎఫ్ నాయుకులు తోకల మణి, నాగర్జున్, వెంకటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మీ కోసం మీ వద్దకే వచ్చా | ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

ఱణిగుంట, ఆగస్టు 16 ప్రభాతవార్త:



ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రజల వద్దకే వచ్చానని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గడప గడపకు వైకాపా ప్రభుత్వంలో భాగంగా రేణిగుంట మండలంలోని వెదళ్ళ చెరువు పంచాయతీ నందలి పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మంగళవారం గడప గడపకు తిరిగారు. వెళ్లి ప్రతిచోట ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. ప్రతి ఇంట ఆయనప్రజాసమస్యలనుఅడిగితెలుసుకుని,వెంటనే పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యేతో పాటు తిరిగిన వారిలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ సంధ్య, రేణిగుంట పట్టణ వైకాపా అధ్యక్షుడు ప్రభాకర్, హైకోర్టు అడ్వకేట్ పేరూరు మునిరెడ్డి, రేణిగుంట మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగేశం, కో-ఆప్షన్ మెంబరు సుభాన్‌రాజా, రేణిగుంట పట్టణ వైకాపా ఉపాధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, సింగిల్‌విండో చైర్మన్ గణేష్‌రెడ్డి, వెదళ్ళ చెరువు సర్పంచ్ శోభారాణి, ఎంపీటీసీ ఉమ, గురవరాజుపల్లి సర్పంచ్ రహీం, సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ ఈశ్వరయ్యతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వఅధికారులు,ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు ఉన్నారు.

## ఉత్తమ సేవకులకు ప్రశంసలు



చంద్రగిరి, ఆగస్టు 16 ప్రభాతవార్త:

విధినిర్వహణలో ప్రజలకు అందుబాటులో వుంటూ ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మమత, పోలీస్ విభాగంలో చంద్రగిరి మండల స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మురళీ రెడ్డి, రెవెన్యూ విభాగంలో నరశింగాపురం విఆర్ఓగా విధులు నిర్వహించిన విజయ్‌కుమార్ మంత్రి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ నేపథ్యంలో సహచర ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, అధికారుల నుండి వీరు అభినందనలు అందుకున్నారు.

## బుల్లెట్ శ్యాంకు బుల్లెట్ బహూకరణ

శ్రీకాళహస్తి,ఆగస్టు 16 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సభ్యుడు బుల్లెట్ శ్యాంకు శాసనసభ్యుడు బుల్లెట్ మోటార్ సైకిల్‌ను బహూకరించారు. శ్యాం జన్మదిన సందర్భంగా శాసన సభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ మోటార్‌సైకిల్‌ను అందజేశారు. పార్టీ అధికారంలో లేనప్పటి నుంచి పార్టీని తనను నమ్ముకొని నడుస్తున్న వారికి వితరణలు ఇవ్వటంలో ధాతృత్వం ప్రదర్శిస్తున్నారు. కాగా ఇటీవల శ్రీకాళహస్తి మండల పార్టీ పర్యవేక్షకులు నాగూర్‌రెడ్డి రూ.1.5లక్షల విలువ గల మోటార్‌సైకిల్‌ను అందించారు.బుల్లెట్‌శ్యాంకు పలువురు ప్రముఖులు,ధర్మకర్తల మండలి సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీకాళహస్తి అర్బన్ సిఐకు సత్కారం

శ్రీకాళహస్తి,ఆగస్టు 16 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి అర్బన్ సిఐగా అంజూయాదవ్ సమర్థవంతంగా పనిచేస్తూ శాంతి భద్రతలను సంరక్షిస్తూ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులకు భద్రతతో పాటు రక్షణ కల్పించటం వ్యాపారులు, దళారుల నిలువు దోపిడి నుంచి కాపాడటంలో సమర్థవంతంగా పని చేసినందుకు తిరుపతి జిల్లా కేంద్రంతో ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.గతంలో కూడా ఆమె పని చేసిన ప్రతి చోటా శభాష్ అనిపించుకుంటూ ముఖ్యమంత్రి నుంచి కూడా అభినందనలు అందుకున్నారు.ఈ నేపథ్యంలో స్వల్ప కాలంలోనే శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులకు దళారుల దోపిడి నుంచి కాపాడిన ఆమెకు జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డిలు అవార్డుకు ఎంపిక చేసారు. సోమవారం ఉప ముఖ్యమంత్రి నుంచి ఆమె అవార్డును అందుకున్నారు.

## వాజ్‌పేయి నాల్గవ వర్థంతి సందర్భంగా పేదలకు వితరణ

శ్రీకాళహస్తి,ఆగస్టు 16 ప్రభాతవార్త



మాజీ ప్రధాని బిజెపిని జనానికి దగ్గరగా చేర్చి, సమర్థవంతంగా పరిపాలించిన దివంగత మహానేత ప్రధానమంత్రి ఆటల్‌బీహారి వాజ్‌పేయి నాల్గవ వర్థంతిని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు కండ్రిగ ఉమా సారథ్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సామాజిక కార్యక్రమాల్ని నిర్వహించారు.పట్టణంలోని పాత బస్టాండు వద్ద బిజెపి సీనియర్ నాయకులు గరికపాటి రమేష్‌బాబు సారథ్యంలో వాజ్‌పేయి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. నిరుపేదలకు మిఠాయిలను పంచిపెట్టారు.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన కండ్రిగ ఉమ మాట్లాడుతూ మాజీ ప్రధాని దేశ ప్రజలకు అందించిన స్వచ్ఛమైన పాలనను మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో తిరుపతి పార్లమెంటరీ మోర్చప్రధాన కార్యదర్శి ప్రతిజ్ఞ, బిజెపి నాయకులు వాసు, ఢిల్లి తదితరులు పాల్గొన్నారు.

## చిరుత సంచారంతో ఎస్వీయూలో భయంభయం

తిరుపతి,ఆగస్టు 16ప్రభాతవార్త:

తిరుపతి శేషాచలం అటవీప్రాంతం పరిసరాల్లోని ప్రాంతాల్లో చిరుతపులుల సంచారం ఎక్కువైంది. తాజాగా మంగళవారం సాయంత్రం తిరుపతిలోని అలిపిరి అటవీప్రాంతం సరిహద్దులో ఉన్న ఎస్వీయూనివర్సిటీ హాస్టల్స్, పరిపాలన భవనం సమీపంలో ఓ చిరుతపులి సంచరించింది. దీన్ని తోటి విద్యార్థినులుగమనించి భయంతో పరుగులు తీశారు. ఎస్వీయూలో ఉన్న కుక్కలను వేటాడుతూ చిరుతలు హాస్టల్స్ సమీపంలోకి వచ్చాయి. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.సమాచారంఅందుకున్నఅటవీశాఖవర్గాలుఎస్వీయూకుచేరుకునిపరిస్థితిని సమీక్షించారు.

## వైభవంగా గంగమ్మ జాతర వేడుకలు ప్రారంభం

– పాల్గొన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

నారాయణవనం, ఆగస్టు 16 ప్రభాతవార్త :

మండలంలోని నారాయణవనం పంచాయతీతో పాటు చుట్టుపక్కల ఏడు గ్రామాల్లో మంగళవారం నుంచి గంగజాతర వేడుకలు ఘనంగా ప్రారంభమైనది. నారాయణవనం, కీళగరం, సముదాయం, వికె.పాలెం, నాగిలేరు, బొబ్బరాజుపాలెం గ్రామాల్లో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అన్ని గ్రామాల్లోని వీధుల్లో వేపాకుతోరణాలను కట్టారు. మొకు(క్కు)బడి కలిగిన భక్తులు అంబల్లు పోశారు. రాత్రి అమ్మవారిని అన్ని గ్రామాల్లోను ట్రాక్టర్‌పై అదిరోహించి ఘనంగా ఊరేగించారు. నారాయణవనంలో మాత్రం బలిజసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం బలిజ కులానికి చెందిన యువకుడు పేరంటాళ్ల(ఆడవేషం ధరించి)వేషాదారణలో నగరవీధుల్లో ఊరేగారు. స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఊరేగింపు సందర్భంగా పుత్తూరు రూరల్ సిఐ ఎం సురేష్‌కుమార్, ఎస్ఐ పరమేష్‌నాయక్, స్థానిక పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. ఈ ఉత్సవాలను నారాయవనంలో బలిజ సంఘం నాయకులు శరత్‌కుమార్, చలపతిబాబు, సముదాయంలో సర్పంచ్ సుబ్రమణ్యంరెడ్డి, హేమచంద్రారెడ్డి, దళవాయి.బాబురెడ్డి, బొబ్బరాజుపాలెంలో మాజీ జడ్పీటిసి ధర్మయ్య, సర్పంచ్ రమేష్, మాజీ ఎంపిటిసి దామోదర్‌శెట్టి, నాగిలేరులో తాజా మాజీ సర్పంచ్ పి.కస్తూరిగిరిబాబు, వికెపాలెంలో సర్పంచ్ ధర్మలింగం, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.

## బాలోత్సవంలో విశ్వం విద్యార్థులకు బహుమతులు



తిరుపతి (విద్య), ఆగస్టు 16, ప్రభాతవార్త

తిరుపతి బాలోత్సవం వారు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా వకృత్వ వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విశ్వం విద్యార్థులు పాల్గొని చిత్రలేఖనంలో జిల్లా స్థాయిలోఎన్. ఆశ్రిత రెడ్డి ప్రథమ, బీ. మోనీష్వార్ తృతీయ బహుమతులు సాధించారు. వ్యాసరచన పోటీలో ఎన్. రోషన్ ప్రథమ, ఆర్. మనీషా ద్వితీయ బహుమతులు సాధించారు. వకృత్వ పోటీలో డి. దేవాన్షి, తృతీయ బహుమతులు సాధించారు. వీరితో పాటు పి. ట్వింకిల్, ఎం. తీర్థ, ఏ విష్ణు స్వరూప్, ఏ. తేజ శ్రీలు కన్సోలేషన్ బహుమతులు సాధించారు. ప్రతిభ కనబర్చిన విశ్వం విద్యార్థులకు జిల్లా విద్యా శాఖ అధికారి శేఖర్, ఎంఎల్‌సి యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎంఎల్‌సి విఠపు బాల సుబ్రమణ్యం, విశ్వ చందన్ రెడ్డి చేతులు మీదుగా ప్రశంస పత్రాలు, బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ విశ్వనాధ రెడ్డి, బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## ఆర్టీసీ సిబ్బందికి 'పవర్ స్టీరింగ్ సిస్టం'పై శిక్షణ!

తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 16 ప్రభాతవార్త:



మంగళవారం స్థానిక ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో 8 ఘాట్ రోడ్డు డిపోలకు చెందిన గ్యారేజీ సూపర్‌వైజర్లు,స్టోర్‌సూపర్‌వైజర్లు,బ్రేక్ మెకానిక్‌లకు 'రాణే పవర్ స్టీరింగ్' కంపెనీకి చెందిన సీనియర్ ఇంజనీర్ సత్యనారాయణ,సర్వీస్ ఇంజనీర్లు, అలాగే టెక్నీషియన్ల నేతృత్వంలో 'పవర్ స్టీరింగ్ సిస్టం'పై ఒక్కరోజు సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్టీరింగ్ సిస్టం యొక్క పనితీరు,పవర్ స్టీరింగ్‌లో ఆయిల్ ఎలా మార్చాలి,సీల్ కిట్‌లు ఎలా మార్చాలి,అదేవిధంగా పవర్ స్టీరింగ్ యొక్క ప్రయోజనాలను క్షుణ్ణంగా సిబ్బందికి వివరించారు.శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి తిమ్మాడి చెంగల్‌రెడ్డి మాట్లాడుతూ రాబోవు బ్రహ్మోత్సవాలలో ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బస్సులు నడపాలని సూచించారు.

## షటిల్ విజేతలకు బహుమతులు అందజేసిన కిరణ్ కుమార్

ఘనంగా ముగిసిన ఆజాదిక అమృత్ మహోత్సవ్ షటిల్ టోర్నమెంట్

తిరుపతి (క్రీడా), ఆగస్టు 16, ప్రభాతవార్త



అజాదీక అమృత్ మహోత్సవ్ సందర్భంగా బాలబాలికలకు వేదా బ్యాడ్మింటన్ ఆకాడమి వారు అండర్ 1, 13, 15 బాలురకు అండర్ 17 బాలికలకు టోర్నమెంట్ నిర్వహించారు.సుమారు 100 మంది క్రీడాకారులు తిరుపతి పరిసరాలు నుండి విజేతలకు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్ ఏపి వైస్ ప్రెసిడెంట్ అండ్ జెన్ అకాడమి కార్యదర్శి కిరణ్ కుమార్ చేతుల మీదుగా అందజేసారు. విజేతలు బాలురు అండర్ 11, విన్నర్ విశాల్ కార్తీక్, రన్నర్ హరిసోనాల్, అండర్ 13, విన్నర్ మహిధర్, రన్నర్ విశాల్ కార్తిక్ అండర్ 15 విన్నర్ మిథున్,రన్నర్ మహిధర్, బాలికలు అండర్ 17 విన్నర్ లోహిత పొలాచి, రన్నర్ తనూజలకు మెమెంటో సర్టిపికేట్‌లుఇచ్చారు. వేదా బ్యాడ్మింటన్ అకాడమి డైరెక్టర్లు వసంతపల్లి హరినాద్, రమేష్‌లు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల పట్ల దుర్మార్గపు తీరు

టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు

చంద్రగిరి, ఆగస్టు 16 ప్రభాతవార్త:



మండల పరిధిలోని గంగుడుపల్లి సచివాలయంలో కొంతకాలంగా ఉద్యోగులు, వాలంటీర్లు ఎదుర్కొంటున్న సర్పంచ్ అనుచరుల దుర్మార్గపు తీరును టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు తీవ్రంగా ఖండించారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గంగుడుపల్లికి చెందిన అధికార పార్టీ చెందిన చిరంజీవి రెడ్డి మద్యం మత్తులో సచివాలయ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేయడం దారుణమన్నారు. గత కొంత కాలంగా సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నప్పటికీ ఎంపిడిఓ, తహశీల్దార్, సిఐ ఏ ఒక్కరూ వారికి కనీస భరోసా కల్పించలేదని దుయ్యబట్టారు. అదేవిధంగా టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగపల్లి భాస్కర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు అధికార పార్టీ వేధింపులు ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే వుండేవన్నారు. ఇప్పుడు అధికారులపై మొదలైందన్నారు. వైసిపి నాయకుల వేధింపులపై చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులకు, వాలంటీర్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

## పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ

చంద్రగిరి, ఆగస్టు 16 ప్రభాతవార్త:



స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి పంచాయతీ కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు. పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు, సచివాలయ సిబ్బందికి అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పంచాయతీ పారిశుధ్య నిర్మూలనలో కార్మికుల సేవలను అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నగరి చంద్రశేఖర్ రెడ్డి, ఈఓ మహేశ్వరయ్య, ఎంపిటిసిలు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, రాజులగారి సుజాత, మాదవరెడ్డి, అజీజానుసత్ బహార్, నాయకులు చేగు గోవర్ధన్ గుప్తా, కొత్తపాటి కోటి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇకపై నిత్యాన్నభోజన పధకం

శ్రీకాళహస్తి, ఆగస్టు 16 ప్రభాతవార్త



నిరుపేదలకు ఇకపై ప్రతిరోజు మద్యాహ్నభోజనంను ఏర్పాటుచేశామని రాచగున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాధంనాయుడు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇకపై ప్రతిరోజు పట్టణంలోని బైపాస్‌రోడ్డు వద్ద ఉన్న జగన్నాధంనాయుడు జెకె స్టీల్స్ అండ్ సిమెంట్స్ ప్రొపైటర్ దుకాణం వద్ద నిత్యాన్నదాన పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు జి.విజయకుమార్, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంటారమేష్, తొట్టంబేడు మండలపార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్‌నాయుడులు విచ్చేశారు. ఈసందర్భంగా జగన్నాధంనాయుడు మాట్లాడుతూ బైపాస్ మార్గంలోని ప్రాంతంలో హమాలీలు, ఆటోకార్మికులు, భవననిర్మాణకార్మికులు ప్రతినిత్యం వస్తుంటారని వారికి కూలిపనులకు వెళ్తే వచ్చే కూలీలో రోజుకు రూ.80లు భోజనం ఖర్చు అవుతుందని అందరికీ కడుపునిండా అన్నంపెట్టేందుకే ఈ కార్యక్రమాన్ని శివయ్య అనుగ్రహంతో ప్రారంభించామన్నారు. జెకెస్టీల్స్ ప్రొపైటర్ నిత్యాన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కామేష్‌యాదవ్, గాలిమురళీనాయుడు, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంటా.రమేష్,ప్రకాష్‌నాయుడు,ప్రసాద్‌నాయుడు,రమేష్,సురేష్,రాంబాబునాయుడు,ఈశ్వర్‌రెడ్డి, ప్రసాద్, దొరబాబు, మునివేలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ పరమమాత్ముడికి పరమ భక్తులు

కృష్ణ మందిరం ధ్వజ స్థంభానికి ఇత్తడి పూత

చంద్రగిరి, ఆగస్టు 16 ప్రభాతవార్త:



శ్రీ కృష్ణ పరమాత్ముడికి పరభక్తులైన లంకెళ్ళ పాండు రంగయ్యశెట్టి,ప్రభావతమ్మదంపతులు ఆలయ ఆవరణలోని ధ్వజ స్థంభానికి ఇత్తడి పూత చేయించారు. శ్రీ మురళీకృష్ణ దేవాలయం అభివృద్ధిలో తమ వంతు సేవలందిస్తున్న ఈ దంపతులు రూ.4.50 లక్షలు వ్యయంతో ధ్వజ స్థంభానికి ఇత్తడి పూత చేయించారు. ధ్వజస్థంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లంకెళ్ళ లలిత, లంకెళ్ళ శ్రీరాములు, పద్మలత,ఆలయనిర్వహకులునరశింహారెడ్డి,జనార్ధన్‌రెడ్డి,అర్చకులు కృష్ణభట్టార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పశువైద్యాధికారిగా డాక్టర్ హేమకుమార్

ఉత్తమ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్‌గా కిరణ్

రామచంద్రాపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త:



రాష్ట్ర ఉత్తమ పశువైద్యాధికారి కుప్పంబాదూరు పశువైద్యాధికారి డాక్టర్ హేమకుమార్ రాష్ట్ర పశుసంవర్ధక శాఖమంత్రిసిదిరిఅప్పలరాజుచేతులమీదుగా ప్రశంసా పత్రంఅందుకున్నారు.భారత76వస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళ వారం ఏపి ఐఐసి భవనంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. అదేవిధంగా నూతగుంటపల్లిలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కిరణ్, అనుప్పల్లిలో ఏహెచ్ఏగా పనిచేస్తున్న కె.దీప మంత్రి చేతులమీదుగాఉత్తమ సేవా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా వీరిక పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పుత్తూరు ఎస్ఐగా వెంకటమోహన్



పుత్తూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త :

పుత్తూరు సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పి.వెంకటమోహన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఎర్రావారిపాలెం మండల ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఈయన పుత్తూరుకు వచ్చారు.

# తిరుపతి డివిజన్

## నగరి క్లస్టర్ ఎపిడిగా శోభన్‌బాబు బాధ్యతలు

నింద్ర,ఆగస్టు 16 ప్రభాతవార్త :



నగరి క్లస్టర్ డ్వామా ఎపిడిగా టియన్ శోభన్‌బాబు మంగళవారం పదవీబాధ్యతలుస్వీకరించారు. మంగళవారం మండల కేంద్రంలోని సియల్ఆర్‌సి కార్యాలయంలో గతంలో పనిచేసిన ఎపిడి చంద్రశేఖర్‌రాజుకు బాధ్యతలు అప్పగించారు. యంపిడిఓ కేడర్‌లో శ్రీకాళహస్తీఈటిసిలోపనిచేస్తున్నశోభన్‌బాబుపదోన్నతిపొంది నగరి క్లస్టర్ డ్వామా ఎపిడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

నారాయణవనం, ఆగస్టు 16 ప్రభాతవార్త :

మండలంలోని వేదవ్యాస డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం జిల్లా నైపుణ్య అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహించడం జరుగుతుందని ఆశాఖ జిల్లా అధికారి ఎం గుణశేఖర్‌రెడ్డి, వేదవ్యాస డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్‌లు తెలిపారు. జిల్లాలో వివిధ కంపెనీల్లో ఖాళీగా వున్న మగ, ఆడవారిని 820 పోస్టులకు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో అమరరాజ గ్రూప్స్, అపోలో ఫార్మసీ, టీవీఎస్ ట్రైనింగ్ సర్వీసెస్, కుంటుం కేర్, శ్రీరామ గ్రూప్స్, ఇఓఎస్ గ్లోబల్‌లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

## భీమునిచెరువులో శ్రీ వేణుగోపాలస్వామికి మహాకుంభాభిషేకం

నారాయణవనం, ఆగస్టు 16 ప్రభాతవార్త :



సత్యవేడు నియోజకవర్గం శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం స్వగ్రామం భీమునిచెరువులో రాధా రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి మహా కుంభాభిషేక కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభమైనది. ఉదయం గణపతిపూజ, పుణ్యావచనం, రక్షాబంధనం, తీర్థసంగ్రామం, మృత్యుసంగ్రామం, వాస్తు పూజ, వాస్తుబలి, వాస్తుహోమం, యాగశాలపూజ, అంకురార్పణ, వేధికారాధన, పరివాహదేవతల పూజ నిర్వహించారు. అనంతరం స్వామివారిని గ్రామ వీధుల్లో ఊరేగించారు. సాయంత్రం విష్ణుసహస్రనామ పారాయణం, సుమంగళిచే కుంకుమార్చన, సుదర్శన హోమం, రాత్రి 7–8గంటల మధ్య విగ్రహ ప్రతిష్టా, పూర్ణాహుతి జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జడ్పీ ఫైనాన్సియల్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్, ఎంపిపి పి దివాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి పి సుదర్శన్‌రెడ్డి, నారాయణవనం, భీమునిచెరువు సర్పంచులు కెజి శారదమ్మ గణేషన్, మురుగేశం, నిర్వాహకులు ఎం.నారాయణస్వామి, ఎన్ నారాయణస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నారాయణవనంలో పశువైద్య శిబిరాలు ప్రారంభం

నారాయణవనం, ఆగస్టు 16 ప్రభాతవార్త :

నారాయణవనం మండలంలో మంగళవారం నుండి ఈనెల 31 వరకు పశువైద్యశాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ వైద్య శిబిరాలను ప్రారంభించడం జరిగిందని మండల పశువైద్యాధికారులు భార్గవి, డాక్టర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ వర్షాలకు కలుషిత నీటిని తాగడం వల్ల గొర్రెలు,మేకలకడుపులోఉత్పత్తిలఅయ్యేనట్టల(ఏలికపాములు)నునివారణకోసంమందులను వచ్చాయన్నారు.మంగళవారంనుంచిఆయాగ్రామాల్లో నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొని మందులను వేసుకున్నారు.

## టోర్నీ విజేతలకు బహుమతులు

రేణిగుంట, ఆగస్టు 16 ప్రభాతవార్త:



పాంచాలి నగర్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫుట్‌బాల్ టోర్నీని రేణిగుంట మండల వైకాపా ఇన్‌చార్జి పవిత్రరెడ్డి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రారంభించారు. స్థానిక బాలుర హైస్కూలు మైదానంలో జరిగిన టోర్నీలో దాదాపు 16 టీములు పాల్గొన్నాయి. క్రీడాకారులను పవిత్రరెడ్డి పరిచయం చేసుకున్నారు. సాయంత్రం వరకు జరిగిన పోటీల ఫైనల్స్‌లో ధనుష్ సేవన్స్ జట్టుపై తిరుపతికి చెందిన డైనమోస్ జట్టు విజయం సాధించి ట్రోఫీ గెలుచుకుంది. విన్నర్స్‌కు 5116తో పాటు ట్రోఫీ, రన్నర్స్‌కు 3116 ట్రోఫీని అందజేశారు. విన్నర్స్‌కు మెడల్స్ మండల వైకాపా ముస్లిం అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ సమకూర్చారు. బహుమతులు అందజేసిన వారిలో రేణిగుంట సర్పంచ్ నాగేషం, వైకాపా పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, వార్డు మెంబర్లు ఇన్బానాథన్, ఇరానీ ఖాదర్, మస్తాన్, వైసీపీ నేతలు రమేష్ రాయల్‌తదితరులుఉన్నారు. వీరికి ప్రభ మిత్ర బృందం, పంచాలి నగర్ యూత్ ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా వాజ్‌పేయి 4వ వర్థంతి వేడుకలు

తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 16 ప్రభాతవార్త :



మాజీ ప్రధాని స్వర్గీయ భారతరత్న వాజ్‌పేయి 4వ వర్థంతిని పురస్కరించుకుని బీజేపీ జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. దేశంలో జాతీయ రహదారుల నిర్మాణానికి ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మునికృష్ణయాదవ్, సుబ్రమణ్యంరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, దీపక్ యాదవ్, రాజునాయక్, మస్తాన్, చంద్రబాబు యాదవ్, రవి ప్రసాద్, హరికృష్ణ యాదవ్, కల్యాణి, సుప్రద, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి శాంతి పూజలు

కేవీబీ పురం, ఆగస్టు 16 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన కేవీబీ పురంలో స్థానికంగా వెలసిన శ్రీశ్రీశ్రీ సీతాలమ్మ అమ్మవారి ఆలయంలో గత మంగళవారం జరిగిన గ్రామ గంగమ్మజాతర ముగింపు సందర్భంగా అమ్మవారికి శాంతి పూజలను గ్రామంలో అంబలి పోసి సాయంత్రం పొంగళ్లు పెట్టి అమ్మవారిని శాంతి పూజలతో సంతృప్తి పరచారు. గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ అయ్యప్పరెడ్డి పలువురు గ్రామస్థులు కలసి నైవేద్య పూజలతో వైభవంగా నిర్వహించామని, ప్రతి ఇంటా అమ్మవారిని అందరూ దర్శించుకునే విధంగా కృపా కటాక్షాలు కలిగించాలని కోరామన్నారు. ఈ పూజలు పొంగళ్ల ఆనవాయితీగా జరుగుతుందన్నారు.

## వైభవంగా గంగజాతర చాటింపు

పుత్తూరురూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని బజారువీధిలో వెలసిన గ్రామదేవత గంగజాతర చాటింపు కార్యక్రమం మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. అలాగే 21వ తేదీ నుంచి 23 వరకు పురవీధుల్లో గెరిగె ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 23వ తేదీ మంగళవారం రాత్రి చాటు బండి ఊరేగింపు కార్యక్రమంఉంటుందనిసూచించారు. 24వ తేదీ గంగజాతర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

## సిబ్బంది సహకారం మరువలేనిది

తొట్టంబేడు, ఆగస్టు 16 ప్రభాతవార్త



తొట్టంబేడు ఎంపిడిఓ కార్యాలయంలో పనిచేసిన సిబ్బంది సహకారంతన కుమరువలేనిదనిబదిలీ అయి డ్వామా విజిలెన్స్ అధికారిణిగా పదోన్నతిని పొందిన ఎంపిడిఓ డివి.భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం తొట్టంబేడు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన రవి, కార్యాలయాన్ని కంటికి రెప్పలా కాపాడే అంటెండర్లు సుబ్రమణ్యం, రషీద్‌లు వివిధ ప్రాంతాలకు బదిలీ అయ్యారు. ఈనేపధ్యంలో వీరిని ఎంపిడిఓతోపాటు ఎంపిపి ఉన్నంనిర్మల వాసుదేవ నాయుడు, వైస్ ఎంపిపి కన్నలిమల్లిక, తాటిపర్తి వైకాపా యువనాయకులుశోభన్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు,సిబ్బందిదుశ్శాలువ, పూలమాలతో సత్కరించారు.

## శ్రీద్రౌపదీదేవికి వెండి శూలం వితరణ

పుత్తూరురూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలోని శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుస్వామి ఆలయానికి పుత్తూరు పట్టణానికి చెందిన శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూలు కరస్పాండెంట్ సదశివం భార్య రమణకుమారి వెండి శూలంను వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ లారీ మోహన్ శాలువ కప్పి పూలమాల వేసి సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి మోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన విశిష్ట అతిథులు

శ్రీసిటీ, ఆగస్టు 16 ప్రభాతవార్త:



శ్రీహరికోట సతీస్ దావన్ స్పేస్ సెంటర్ (షార్) మాజీ డైరెక్టర్ పద్మశ్రీ డా.కె.నారాయణ, సూళూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డా.ఎన్.రామ్‌గోపాల్ రెడ్డి మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్‌డా.రవీంద్ర సన్నారెడ్డి వారికి స్వాగతం పలికి, ఇక్కడ ప్రపంచ శ్రేణి మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక ప్రగతి గురించి వివరించారు. వెనుక బడిన ప్రాంతాన్ని మోడల్ ఇండస్ట్రియల్ పార్క్‌గా తీర్చిదిద్దడంలో శ్రీసిటీ యాజమాన్య కృషిని ప్రశంసిస్తూ, స్థానికులకు ముఖ్యంగా మహిళలకు పుష్కలంగా ఉద్యోగాలు కల్పించేందుకు చూపుతున్న చొరవను డా.నారాయణ కొనియాడారు. పర్యటనలో భాగంగా అతిథులు శ్రీసిటీ పరిసరాలను, పారిశ్రామిక కార్యకలాపాలను వీక్షించడంతో పాటు కొన్ని పరిశ్రమలను సందర్శించారు.



# నూతన ఆర్డీవోగా రామారావు బాధ్యతల స్వీకారం

శ్రీకాళహస్తి, ఆగస్టు 16 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిరెవెన్యూడివిజన్ అధికారిగా రామారావు బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడిన తర్వాత తొలి ఆర్డీవోగా తిరుపతి మున్సిపల్ కార్యాలయంలో తిరుపతి అడిషనల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూన్న డి.హరిత ఏప్రిల్ 4న బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సమర్థవంతంగా పనిచేయడంతో ఆమె ఐఎఎస్ పదోన్నతి పొందారు. దీంతో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బదిలీచేశారు. ఆమె స్థానంలో తిరుమల, తిరుపతి ధర్మప్రచార పరిషత్‌లో జెఈవోగా విధులునిర్వహిస్తున్న రామారావును ఆర్డీవోగా ప్రభుత్వం నియమించింది. దీంతో కార్యాలయ సిబ్బంది సాదర స్వాగతంపలికారు.అనంతరం ఆయనకు వేదపండితుల ఆశీర్వచనాలు అందించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో పనిచేయడానికి అవకాశం రావడం తనకు ఎంతో అదృష్టమన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అందరి సహకారంతో ముందుకెళ్తా మన్నారు. ఆయన్ను కలసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో శ్రీకాళహస్తి, తొట్టంబేడుతహశీల్దార్‌లుజరీనా, సుధీర్‌రెడ్డి, డిఐలు గురవయ్య, రవిశేఖర్, గ్రామసచివాలయ కార్యదర్శి రాఘవ పలువురు సిబ్బంది ఉన్నారు.

